24 నుంచి కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసనలు

కామారెడ్డి టౌన్, డిసెంబరు 22(ఆంధ్రజ్యోతి): కేంద్ర మంత్రి అమిత్‌షా అంబేద్కర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యల నేపథ్యంలో రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్ ఆదేశాల మేరకు ఈనెల 24,25 తేదీల్లో నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు డీసీసీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్‌రావు తెలిపారు. బీజేపీ ప్రభుత్వం దళితులను అణగదొక్కాలనే ఉద్దేశ్యంతో అంబేద్కర్, ఆయన రచించిన రాజ్యాంగాన్ని టార్గెట్ చేస్తు మాట్లాడుతుందని అన్నారు. నిరసన కార్యక్రమాలకు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పండ్ల రాజు, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు దేవరాజ్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోనె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



కామారెడ్డి కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని ఆరబెడుతున్న రైతులు

ముగిసిన ధాన్యం..
కొనుగోళ్లు!



- జిల్లాలో 4.46 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు
- మరో 10 వేల టన్నుల ధాన్యం వచ్చే అవకాశం
- ఇప్పటికే 414 కొనుగోలు కేంద్రాల మూసివేత
- రూ.1012 కోట్ల విలువ చేసే ధాన్యం కొనుగోళ్లు
- ఇందులో 91 శాతం మంది రైతులకు రూ.988కోట్లు ఖాతాల్లో జమ

కామారెడ్డి, డిసెంబరు 22(ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఈ వానాకాలం సీజన్‌లో ఆలస్యంగానైన ధాన్యం కొనుగోళ్ల ప్రారంభం అయినా చిన్నపాటి ఒడిదొడుకుల మధ్య అధికార యంత్రాంగం ప్రశాంతంగా కొనుగోళ్ల చేపడుతూ వచ్చింది. జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల దాదాపు ముగిసినట్లు సంబంధిత శాఖాధికారులు చెబుతున్నారు. జిల్లా వ్యాప్తంగా ఈ వానాకాలం సీజన్‌లో 5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్ల చేపట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే ఈ సీజన్‌లో వరికి మంచి డిమాండ్ ఉండడంతో ప్రైవేట్ వ్యాపారులు ఎక్కువ ధరకే కొనుగోలు చేస్తుండడంతో రైతులు బహిరంగ మార్కెట్‌లో విక్రయించారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినప్పటికీ మరికొందరు రైతులు కేంద్రాల్లో విక్రయించారు. ఇలా జిల్లా వ్యాప్తంగా 86,485మంది రైతుల నుంచి 4.46లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. మరో 10వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉందని అధికార వర్గాలు చెబుతున్నాయి.

4.46 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు

జిల్లాలోని వానాకాలం సీజన్‌లో ధాన్యం కొనుగోళ్లకు 424 కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ సీజన్‌లో 5లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. గత రెండు నెలలుగా ధాన్యం కొనుగోళ్ల చేపడుతూ వస్తున్నారు. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 86,485 మంది రైతుల నుంచి 4.46 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. కామారెడ్డి డివిజన్ పరిధిలో 1,23,841 మెట్రిక్ టన్నులు, ఎల్లారెడ్డిలో 1,70,594 మెట్రిక్ టన్నులు, బాన్సువాడలో 50,445 మెట్రిక్ టన్నులు, జుక్కల్‌లో 1,20,483 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. ధాన్యం కొనుగోలు దాదాపు పూర్తి కావస్తున్నాయి. ఇప్పటికే 414 కొనుగోలు కేంద్రాలను మూసి వేశారు.

రూ.1012 కోట్ల విలువ చేసే ధాన్యం సేకరణ

జిల్లా వ్యాప్తంగా 86,485 మంది రైతుల నుంచి 4.46 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేపట్టారు. దీని విలువ మొత్తం రూ.1012 కోట్లు ఇందులో 3.98 లక్షల మెట్రిక్ టన్నుల సంబంధించి రైతుల ఖాతాల్లో రూ.1000 కోట్ల ధాన్యం డబ్బులను జమ చేశారు. అంటే 92 శాతం ధాన్యం డబ్బులు పూర్తయ్యాయి. మిగితా 8 శాతం ధాన్యం డబ్బుల చెల్లింపులకు రైతుల వివరాల నమోదు చేపడుతున్నారు. ఈ వారం రోజుల్లో ధాన్యం డబ్బుల చెల్లింపులు సైతం పూర్తి చేస్తామని అధికారులు చెబుతున్నారు.

రూ.49.12 కోట్ల బోనస్ చెల్లింపు

రాష్ట్ర ప్రభుత్వం ఈ వానాకాలం సీజన్‌లో ధాన్యం కొనుగోళ్లలో సన్న రకం వరికి క్వింటాల్‌కు రూ.500ల బోనస్ అమలు చేసింది. ఇందులో భాగంగా జిల్లాలో సన్న రకం, దొడ్డు రకం కొనుగోళ్లను వేర్వేరుగా చేపట్టారు. సన్నరకం ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు సుమారు 60కి పైగా కేంద్రాలను ఏర్పాటు చేశారు. జిల్లావ్యాప్తంగా 98,231 మెట్రిక్ టన్నుల సన్న ధాన్యాన్ని 15,311 మంది రైతుల నుంచి కొనుగోలు చేశారు. ఇందులో బోనస్ కింద రూ.49.12 కోట్ల డబ్బులను ఆయా రైతుల ఖాతాలో ప్రభుత్వం అదనంగా జమ చేసింది.



రాష్ట్రస్థాయి గణిత ప్రతిభ పరీక్షల్లో రెండో స్థానంలో నిలిచిన జాహీద్

రాష్ట్రస్థాయి గణిత ప్రతిభా పరీక్షల్లో సత్తాచాటిన విద్యార్థి

కామారెడ్డి టౌన్, డిసెంబరు 22(ఆంధ్రజ్యోతి): బాన్సువాడ మండలం బోర్లంకు చెందిన ఎస్‌కే జాహీద్ అనే విద్యార్థి రాష్ట్రస్థాయి గణిత ప్రతిభ పరీక్షల్లో సత్తా చాటినట్లు గణిత ఫోరం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు తాడ్వాయి శ్రీనివాస్ తెలిపారు. హైదరాబాద్‌లోని హయత్‌నగర్ జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రతిభ పరీక్షలు నిర్వహించగా జాహీద్ మంచి ప్రతిభకనభరిచి రెండో స్థానంలో నిలిచాడని తెలిపారు. విద్యార్థినిని ఎమ్మెల్సీ కూర రఘోత్తమరెడ్డి, ఎస్‌సీఆర్‌టీ డైరెక్టర్ రమేష్, జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి రామారావులు అభినందించారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం తిరిగి ఏర్పాటైన గృహనిర్మాణ శాఖ

- నిజామాబాద్ జిల్లాలో ఇతర శాఖల్లోకి వెళ్లిన వారికి తిరిగి రావాలని ఉత్తర్వులు
- మండల స్థాయిలో త్వరలో నియామకాలు

నిజామాబాద్, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించడంతో మళ్లీ గృహ నిర్మాణ శాఖ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. నిజామాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో ఈశాఖ కార్యాలయం ప్రస్తుతం కొనసాగుతుండగా డిప్యూటేషన్‌పై ఇతర శాఖలకు వెళ్లిన వారిని తిరిగి రప్పిస్తున్నారు. గృహ నిర్మాణ శాఖలో పోస్టింగ్ ఇస్తున్నారు. గతంలో ఈ శాఖలో పనిచేసి రిటైర్ అయిన వారిని మినహాయించి ఇతర ఉద్యోగులందరినీ తిరిగి మండల, డివిజన్, జిల్లాస్థాయిలో నియమించేందుకు ఏర్పాట్లను చేస్తున్నారు. గత ప్రభుత్వం ఈ శాఖలో పని చేసిన వారిని రోడ్లు, భవనాలు, పంచాయతీ రాజ్‌తో పాటు ఇతర శాఖల్లో నియమించింది. వారందరిని తిరిగి శాఖలోకి తీసుకురావడంతో పాటు కొత్తవారిని నియమించేందుకు ఏర్పాట్లను చేస్తున్నారు. ఇప్పటికీ కొంతమంది ఇంజనీర్లను శాఖలో నియమించిన అధికారులు ఇందిరమ్మ పథకాన్ని ప్రారంభించేందుకు ఏర్పాట్లను చేస్తున్నారు.

దరఖాస్తుల పరిశీలన

ప్రభుత్వం ఇందిరమ్మ పథకాన్ని తిరిగి మొదలు పెట్టింది. ప్రతీ నియోజకవర్గానికి 3వేల 500 ఇళ్లను మంజూరు చేసింది. ప్రజాపాలనలో ఇళ్ల కోసం దరఖాస్తులు చేసిన వారి వివరాలను పరిశీలిస్తున్నారు. దరఖాస్తుల ఆధారంగా నిజామాబాద్ జిల్లాలోని 545 గ్రామాలు, నాలుగు మున్సిపాలిటీల పరిధిలో గడిచిన పది రోజులుగా సర్వేను కొనసాగిస్తున్నారు. ప్రజాపాలన సమయంలో దరఖాస్తు చేసిన వారి వివరాలను పరిశీలించడంతో పాటు అర్హులైన వారి వివరాలను మొబైల్ యాప్‌లో నమోదు చేస్తున్నారు. దరఖాస్తుదారులు ప్రస్తుతం ఉంటున్న ఇంటి వివరాలను నమోదు చేయడంతో పాటు వారి సొంత ఇంటి స్థలాలను కూడా ఈ యాప్‌లో అప్లోడ్ చేస్తున్నారు. ఈ వివరాలన్నీ పరిశీలించిన తర్వాత ఇందిరమ్మ ఇళ్లకు అర్హులైన లబ్ధిదారుల జాబితాను ఎంపిక చేస్తారు. వారికి ఇళ్లను మంజూరు చేయడంతో పాటు ఇందిరమ్మ పథకం కింద 5 లక్షల రూపాయలను ఇస్తారు. ఇంటి నిర్మాణం బట్టి 3 లేదా 4 విడతల్లో లబ్ధిదారుల ఖాతాల్లోకి జమ చేస్తారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రజాపాలనలో భాగంగా 3లక్షల 55వేలకు పైగా మంది దరకాస్తులు చేసుకున్నారు. ఆ వివరాలన్నీ ప్రస్తుతం పరిశీలిస్తున్న అధికారులు పూర్తయిన తర్వాత నియోజకవర్గానికి 3500మందిని ఎంపిక చేస్తారు. వారి ఇళ్ల నిర్మాణం చేసే విధంగా గృహ నిర్మాణ శాఖ ద్వారా పర్యవేక్షిస్తారు. గత ప్రభుత్వ హయాంలో గృహనిర్మాణ శాఖను ఎత్తివేశారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ హయాంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో భారీ అవకతవకలు జరిగాయని అప్పటి ప్రభుత్వం భావించింది. వాటిపైన కమిటీలు వేయడంతో పాటు శాఖను కూడా తీసివేశారు. ఈ శాఖలో పనిచేసిన ఇంజనీర్లు, ఇతర సిబ్బందిని వేరే శాఖలోకి డిప్యూటేషన్‌పై నియమించారు.

గృహ నిర్మాణ శాఖలోకి తిరిగి వచ్చేలా ఉత్తర్వుల జారీ

గత పదేళ్లుగా ఆ అధికారులంతా ఆ శాఖల్లోనే కొనసాగుతున్నారు. ఇంజనీర్లు ఎక్కువగా రోడ్లు, భవనాలు, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యుఎస్, మున్సిపల్‌తో పాటు ఇరిగేషన్ శాఖల్లో చేరారు. వీరిలో కొంతమంది పదవీ విరమణ కూడా చేశారు. ప్రస్తుతం ఉన్న ఇంజనీర్లు, ఇతర సిబ్బందిని తిరిగి రప్పించేందుకు ప్రయత్నాలు చేస్తు న్నారు. ప్రస్తుత ప్రభుత్వం గృహనిర్మాణ శాఖను ఏర్పాటు చేయడంతో పాటు గతంలో పని చేసిన అధికారులందరిని తిరిగి శాఖలోకి తీసుకువచ్చేందుకు ఉత్తర్వులను జారీ చేసింది. వివిధ శాఖల్లో పని చేస్తున్న ఇంజనీరింగ్ అధికారులతో పాటు ఇతర సిబ్బందిని కూడా తీసుకువచ్చేందుకు ఏర్పాట్లను చేస్తున్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఇప్పటి వరకు ఒక ప్రాజెక్టు మేనేజర్, ఒక ఈఈ, ఇద్దరు ఏఈలు, ఇద్దరు జూనియర్ అసిస్టెంట్‌లు శాఖలో చేరారు. కలెక్టరేట్‌లో వీరికోసం ఒక విభాగాన్ని ఏర్పాటు చేశారు. మరికొద్ది రోజుల్లో మండల స్థాయిలో పని చేసేందుకు ఏఈలు, డీఈల నియామకం చేయనున్నారు. ప్రతీ మండలానికి ఒక ఏఈ ఉండే విధంగా నియామకాలు చేయనున్నారు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన తర్వాత ఆయా మండలాల పరిధిలోని ఇళ్ల నిర్మాణాలు ఈ ఏఈలే పర్యవేక్షించనున్నారు. మండలస్థాయిలో ఏర్పాటు చేసే కార్యాలయాల్లో ఏఈలతో పాటు ఇతర సిబ్బంది ఉండే విధంగా ఏర్పాట్లను చేస్తున్నారు. వివిధ శాఖల నుంచి సిబ్బంది దొరకకపోతే ఔట్ సోర్సింగ్ విధానంలో తీసుకుని పనులను కొనసాగిచేందుకు ఏర్పాట్లను చేశారు. ప్రభుత్వం తిరిగి శాఖను ఏర్పాటు చేయడంతో పాటు డిప్యూటేషన్ వెళ్లిన అధికారులను తిరిగి చేరాలని ఉత్తర్వులు ఇస్తున్నట్లు ఆ శాఖలో చేరిన అధికారులు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తయ్యేలోపు మిగతా సిబ్బంది నియామకం కూడా జరుగుతుందని వారు తెలిపారు. కొత్త కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం వల్ల జిల్లాలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగానే నిర్మాణాలు పర్యవేక్షించే అవకాశం ఏర్పడింది.



కామారెడ్డిలో ఆందోళన చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

వండి వడ్డించలేం!

- మధ్యాహ్న భోజన కార్మికుల ఆందోళన
- అప్పులు తెచ్చి వంట చేస్తున్నవైనం
- నెలల తరబడి రాని బిల్లులు, వేతనాలు
- పెరిగిన ధరలతో ఉక్కిరిబిక్కిరి

కామారెడ్డి టౌన్, డిసెంబరు 22(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వండి వడ్డించలేమని కార్మికులు ఆందోళన బాట పడుతున్నారు. ఇటీవల కామారెడ్డి జిల్లా కేంద్రంలో మధ్యాహ్న భోజన కార్మికులు ఆందోళన చేపట్టి తమ డిమాండ్‌లను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. నెలల తరబడి బిల్లులు, గౌరవ వేతనాలు రాకపోవడంతో అప్పులు తెచ్చి అన్నం పెట్టలేమని చెబుతున్నారు. పలు మండలాల్లో పలువురు కార్మికులు వంట చేయడం బంద్ చేశారు. దీంతో విద్యార్థులు ఇంటి నుంచి భోజనం తెచ్చుకునే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. గతంలో చేసిన వాటికి బిల్లులు రావడం లేదని పైగా రాగి జావా పోయాలని పిల్లలకు వండి పెట్టాలని అధికారులు ఒత్తిడి చేస్తున్నారని పేర్కొంటున్నారు. అప్పులు తెచ్చి వంట చేస్తున్న నెలల తరబడి బిల్లులు రాకపోవడంతో ఏం చేయాలో అర్థం కావడం లేదని కార్మికులు ఆవేదన చెందుతున్నారు. అదేవిధంగా గతంలో సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు రూ.10 వేల గౌరవ వేతనం అందించాలని కోరుతున్నారు.

బిల్లుల కోసం నిరీక్షణ

ప్రభుత్వ పాఠశాల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కోసం సివిల్ సప్లయ్ ద్వారా ప్రభుత్వం బియ్యం సరఫరా చేస్తు వచ్చింది. రోజువారీగా ఏ ఆహారాన్ని అందించాలి వాటికి కావాల్సిన సామగ్రి ఏమిటి అనేది స్పష్టంగా వెల్లడిస్తు మెనూను సూచించింది. రోజు మిక్స్‌డ్ వెజిటేబుల్ కర్రీ ఉండాలని దీనికి అదనంగా ఆయా వారాల్లో కిచిడి, గుడ్డు, సాంబార్, ఆకుకూర, వెజిటబుల్ బిర్యాని అందించాలని పేర్కొంది. అయితే ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకు ఒక్కో విద్యార్థికి రూ.5.45, ఆరు నుంచి 8వ తరగతి వరకు రూ.8.17, తొమ్మిది, పదో తరగతి విద్యార్థులకు రూ.10.67 చొప్పున ప్రభుత్వం చెల్లిస్తోంది. వంట ఏజెన్సీల నిర్వాహకులు నిత్యావసర సరుకులను కొనుగోలు చేసి ప్రభుత్వం నుంచి వచ్చినప్పుడు తీసుకుంటారు. నెలనెల డబ్బులు చెల్లించకుండా పెండింగ్‌లో ఉంచడం వల్ల ఆర్థిక భారం పడుతోందని కార్మికులు వాపోతున్నారు. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశన్నంటుతుండడం అప్పుచేసి మధ్యాహ్న భోజనంను విద్యార్థులు వడ్డిస్తుండడంతో ఒకవేళ ప్రభుత్వం బిల్లులు చెల్లించినా వడ్డీలకు మాత్రమే సరిపోతుందని పేర్కొంటున్నారు.

ఇవీ కార్మికుల డిమాండ్లు

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని, కోడిగుడ్లకు అదనంగా బడ్జెట్ కేటాయించాలని గ్యాస్ సబ్సిడీ ఇవ్వాలని, గుర్తింపు కార్డులు సైతం ప్రభుత్వమే చెల్లించాలని కోరుతున్నారు. వంటషెడ్లు, వంటపాత్రలు తదితర మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. యూనిఫాం, సామాజిక భద్రత కల్పించాలని, మధ్యాహ్న భోజన కార్మికులకు పీఎఫ్, ఈఎస్‌ఐ కల్పించాలని, ఎలాంటి షరతులు లేకుండా బ్యాంకుల ద్వారా రుణాలు అందించాలని, పబ్లిక్ ఫైనాన్స్ మేనెజ్‌మెంట్ సిస్టం ద్వారా బిల్లులు, జీతాలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రూ.10వేల గౌరవ వేతనం అందించాలని అందుకు అనుగుణంగా సీఎం రేవంత్‌రెడ్డి దృష్టి సారించాలని కోరుతున్నామన్నారు.

రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట



జంగంపల్లి పెద్ద చెరువు నీటిని వదులుతున్న దృశ్యం

భిక్కనూరు, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి): రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని డీసీసీబీ డైరెక్టర్ సిద్ధరాములు, జంగంపల్లి మాజీ సర్పంచ్ నర్సింలు యాదవ్ అన్నారు. ఆదివారం గ్రామంలోని పెద్దచెరువు నుంచి యాసంగి పంటకు అఖిలపక్షం ఆధ్వర్యంలో నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వానాకాలంలో మంచి వర్షాలు కురవడంతో చెరువుల్లో నీరు పుష్కలంగా ఉందని అన్నారు. అంతకుముందుగా గంగమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో విండో ఉపాధ్యక్షుడు వాసు యాదవ్, వీడీసీ చైర్మన్ శివలింగం, ఏఎంసీ డైరెక్టర్ మమత, అఖిలపక్షం నాయకులు రాములు, రమేష్, నరేష్, బాబు, నరేందర్, ప్రవీణ్, వెంకయ్య, బాల్‌చంద్రం, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు గణితం అంటే భయపడొద్దు

● మండల విద్యాశాఖ అధికారి నాగయ్య



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

బోధన్‌రూరల్,డిసెంబరు22(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు గణితం అంటే భయాన్ని వీడి ఆసక్తిని పెంచుకోవాలని బోధన్ మండల విద్యాశాఖ అధికారి నాగయ్య అన్నారు. ఆదివారం జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా విజయ సాయి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్రహేళిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ యొక్క గొప్ప తనాన్ని వివరించారు. నిజ జీవితంలో గణితం యొక్క ప్రాధాన్యతను తెలుపుతూ గణితం బోధించే ఉపాధ్యాయులను స్మరించారు. గణితం ద్వారా ఆలోచన శక్తిని పెంపొందించుకోవచ్చని, సృజనాత్మకతను పదును పెట్టేది గణితం అని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కృష్ణ మోహన్, మేనేజర్ ఐఆర్ చక్రవర్తి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమ్మెకు పీడీఎస్‌యూ మద్దతు



కస్తూర్బా విద్యార్థులతో కలిసి మద్దతు తెలుపుతున్న జిల్లా అధ్యక్షుడు నరేందర్

ఆర్మూర్‌టౌన్, డిసెంబరు22(ఆంధ్రజ్యోతి): సర్వశిక్ష అభియాన్ ఉద్యోగుల సమ్మెకు పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని కస్తూర్బా పాఠశాల వద్ద విద్యార్థులతో కలిసి మద్దతు తెలుపుతున్నట్లు జిల్లా అధ్యక్షుడు ఎం.నరేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 15రోజులుగా సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులు సమ్మె చేస్తున్నారని, వారికి ఉద్యోగ భద్రత, సరైన వేతనం, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు స్పందించకపోవడం సరైన విధానం కాదని అన్నారు. సమ్మె వల్ల విద్యార్థులు నష్టపోతున్నారని, రాబోయే పరీక్షలకు సమయం దగ్గర పడుతుందని, తక్షణమే ప్రభుత్వం స్పందించి విద్యార్థులకు నష్టం జరుగకుండా చూడాలని తెలిపారు. ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకపోతే వేల మంది విద్యార్థులతో కలిసి ఉద్యమబాట పట్టాల్సి వస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యు ఏరియా అధ్యక్షుడు అనిల్, ఏరియా కార్యదర్శి నితిన్, నాయకులు మమత, సాయిరాం, నవనీత్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కాక వర్ధంతి



భీమ్‌గల్‌లో కాక చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

భీమ్‌గల్, డిసెంబరు22(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఆదేశాలనుసారం ఆదివారం పట్టణ కేంద్రంలోని పురపాలక కార్యాలయంలో స్వర్గీయ గడ్డం వెంకట స్వామి (కాక) వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ సాధన కోసం కాక చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామకృష్ణ, ఇన్‌చార్జీ సానిటేషన్ ఇన్‌స్పెక్టర్ ఓంకార్, కంప్యూటర్ ఆపరేటర్ హరిష్, మధు, వికాస్, ప్రవీన్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

కోటగిరి: రుద్రూరు మండల కేంద్రంలోని ఆహార శాస్త్ర సాంకేతిక కళాశాలలో ఆదివారం మాజీ కేంద్రమంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడ్డం వెంకట స్వామి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. వెంకట స్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ఇన్‌చార్జి అసోసియేట్ డీన్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో మాజీ కేంద్రమంత్రి వెంకట స్వామి కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



కోటగిరిలో..

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నవీపేట,డిసెంబరు22(ఆంధ్రజ్యోతి): రెంజల్ మండలం బాగేపల్లి 132కేవీ సబ్ స్టేషన్ పరిధిలోని నవీపేట సెక్షన్ మరమ్మతులలో భాగంగా సోమవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని ట్రాన్స్‌కో ఏడీఈ ప్రశాంత్ రెడ్డి తెలిపారు. ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని అన్నారు. నవీపేట, రాంపూర్, కోస్లీ, యంచ, కమలాపూర్, మల్కాపూర్‌లోని 33/11 సబ్ స్టేషన్‌ల పరిధిలోని గ్రామాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని, వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

యంచ ఎత్తిపోతల ఆధునికీకరణకు నిధుల మంజూరు

నవీపేట,డిసెంబరు22(ఆంధ్రజ్యోతి): మండలంలోని యంచ ఎత్తిపోతల పథకం ఆధునీకరణకు 39.50లక్షల నిధుల మంజూరయ్యాయని ఎత్తిపోతల పథకం ఛైర్మన్ బాపురావు తెలిపారు. ప్రస్తుతం ఎత్తిపోతల పథకంకు సంబంధించిన రెండు మోటార్లు, పంపులు పాడైపోయ్యాయని అన్నారు. మంజూరైన నిధులతో నూతనంగా రెండు మోటార్లు, పంపులతో పాటు ఇతర పరికరాలను సమకూర్చడం జరుగుతుందని ఆయన వివరించారు. యంచ ఎత్తిపోతల పథకం ఆధునీకరణకు 39.50లక్షల నిధులు మంజూరు చేయించిన బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి రైతుల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా లక్ష్మీనర్సయ్య

ఆర్మూర్‌టౌన్, డిసెంబరు22(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా జడ్పీహెచ్‌ఎస్ బాలుర హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు పి.లక్ష్మీనర్సయ్య ఎంపికయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జిల్లా సంఘం బలోపేతానికి కృషి చేస్తూ తమ సమస్యలు పరిష్కరించడంలో ముందుంటానని అన్నారు. ఈ సందర్భంగా తమ ఎన్నికకు సహకరించిన రాష్ట్ర ప్రధానకార్యదర్శి రాజగంగారెడ్డి, ట్రెజరర్ గిరిధర్‌గౌడ్, మోహన్, తుకారాంలకు ధన్యవాదాలు తెలిపారు.

అమిత్‌షాను హోం మంత్రి పదవి నుంచి తొలగించాలి

● పోచంపాడ్ ఎక్స్‌రోడ్డు వద్ద తీవ్ర ఉద్రిక్తత ● అమిత్‌షా దిష్టిబొమ్మను రహదారిపై తీసుకెళ్లడంపై తోపులాట



పోచంపాడ్ ఎక్స్‌రోడ్డు వద్ద అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేస్తున్న దళిత నాయకులు



పోలీసులకు దళిత సంఘాల నాయకుల మధ్య తపులాట



రెంజల్‌లో..

మెండోర, డిసెంబరు22(ఆంధ్రజ్యోతి): భారత రాజ్యంగా నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యాలు చేసిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా వెంటనే క్షమాపణ చెప్పి మంత్రి పదవి నుంచి తొలగించాలని దళిత సంఘాల నాయకులు సావెల్ గంగాధర్, తలారి గంగాధర్‌లు డిమాండ్ చేశారు. ఆదివారం పోచంపాడ్ ఎక్స్‌రోడ్డు వద్ద మండల దళిత సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యాలను నిరసిస్తూ నిరసన తెలిపి అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవ భారత నిర్మాణ అంబేద్కర్ రూపొందించిన భారతరాజ్యాంగం గురించి ప్రస్తావించిన అమిత్‌షా తీరు తన మనువాద దృక్పథాన్ని బయట పెట్టారని అన్నారు. అమిత్‌షా అంబేద్కర్ పేరును అవమానిస్తూ పార్లమెం టల్‌లో ప్రస్తావించడం భారత జాతికి అవమానించడమేనని పేర్కొన్నారు. అంబేదకర్ లేకపోతే హోం మంత్రిగా పదవిలో ఉన్నవంటే దానికి కారణం అంబేద్కర్ పెట్టిన బిక్ష అనే విషయాన్న గుర్తు పెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘం నాయకులు కమలాకర్, సురేష్,రాజు,గణేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

● దళిత నాయకులు పోలీసుల మధ్య తోపులాట

అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన ర్యాలీ చేరుకోగానే అమిత్‌షా దిష్టిబొమ్మను జాతీయ రహదారిపై తీసుకెళ్ళడానికి దళిత సంఘాల నాయకులు ప్రయత్నించగానే పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో కొద్దిసేపు అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఆర్మూర్‌రూరల్ సీఐ శ్రీధర్‌రెడ్డి దళిత సంఘాల నాయకులకు సర్ది చెప్పారు. జాతీ రహదారిపై దిష్టిబొమ్మ వద్దకు అనుమతిలేదని చెప్పిన వినకుంటే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించడంతో అమిత్‌షా దిష్టిబొమ్మను పోచంపాడ్ ఎక్స్‌రోడ్ వద్ద అంబేద్కర్ విగ్రహం ముందు అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేశారు. నిరసన ర్యాలీ లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగ కుండా ఆర్మూర్‌రరల్ సీఐ శ్రీధర్ రెడ్డి, బాల్కొండ, ముప్కాల్, మోర్తాడ్ ఎస్సీలు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

రెంజల్: రాజ్యాంగ బద్దంగా ఎన్నికైన కేంద్ర హోంమంత్రి అమిత్ షా అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే కేంద్ర మంత్రిగా నేడు పదవిని అనుభవిస్తూ అంబేద్కర్‌ను అవమానిస్తే చూస్తూ ఊరుకునేది లేదని మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి నీరడి రవి హెచ్చరించారు. ఆదివారం రెంజల్ మండల కేంద్రంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేసి గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగిస్తూ అంబేద్కర్‌ను అవమానపర్చడం సిగ్గుసిగ్గు అంటూ ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను అవమానపర్చిన మంత్రి అమిత్‌షాను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్‌ను అవమానపర్చేలా వ్యాఖ్యలు చేయడాన్ని ఖండించారు. ప్రజాస్వామ్యబద్దంగా ఎన్నికైన అమిత్ షా భారత రాజ్యాంగం ప్రకారం ఎంపీగా ఎన్నికైన కేంద్రమంత్రిగా చెలామణి అవుతున్నారంటే అది అంబేద్కర్ పుణ్యమేనని గుర్తించుకోవాలన్నారు. ప్రతీ ఒక్కరు కేంద్రమంత్రి వ్యాఖ్యలను ఖండించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల గౌరవ అధ్యక్షుడు బోగిడి రవి, జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు గైని కిరణ్, గ్రామ అధ్యక్షుడు గైని సాయిలు, దేవరాజు, ఆనంద్, అబ్బయ్య, ప్రభాకర్, మదన్, గంగాధర్, శేఖర్, ప్రసాద్, మహేందర్, శివ కుమార్, సాయిలు, రమేష్, సంతోష్, నారాయణ, భూమయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



వేల్పూర్‌లో..

వేల్పూర్: ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్.అంబేద్కర్ పై పార్లమెంట్‌లో అనుచిత వ్యాఖ్యాలు చేసిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాను తక్షణమే బర్తరఫ్ చేయాలని వేల్పూర్ మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు జి.ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఆదివారం వేల్పూర్‌లోని శివాజీ మహరాజ్ విగ్రహం వద్ద ఆయన సంఘ సభ్యులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఈనెల 17న పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్‌పై అమిత్‌షా అనుచిత వ్యాఖ్యాలపై దేశప్రజలకు క్షమాపణ చెబుతూ తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అంతేగాకుండా ఆర్టికల్ -72 వాచ్-2 ప్రకారం అమిత్‌షాను రాష్ట్రపతి తక్షణమే బర్తరఫ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో అంబేద్కర్ సంఘం కార్యదర్శి బాబురావు, సలహదారులు అశోక్, అజయ్, గంగాధర్, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



నందిపేటలో చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి



కమ్మర్‌పల్లిలో ..

నందిపేట, డిసెంబరు22(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని రైతు వేదికలో ఆదివారం నందిపేట, డొంకేశ్వర్ మండలాలలకు చెందిన లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు నాగ సురేష్, డొంకేశ్వర్ మండల అధ్యక్షుడు సురేందర్, నాయకులు గాండ్ల నర్సాగౌడ్, నాగ తారక, సూది సాయికుమార్, అరుట్ల రమేష్, రాజు, హరీష్ గౌడ్, నందిపేట, డొంకేశ్వర్ మండలాలకు చెందిన రెవెన్యూ అధికారులు, సిబ్బంది, కార్యకర్తలు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లిలో సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

కమ్మర్‌పల్లి, డిసెంబరు 22: (ఆంధ్రజ్యోతి) కమ్మర్‌పల్లి గ్రామానికి చెందిన బాధిత కుటంబాలకు మంజూరైన సీఎంరిలీఫ్ ఫండ్ చెక్కులను ఆదివారం కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. వివిద కారణాలతో అనారోగ్యపాలై ఆసుపత్రుల్లో మెరుగైన చికిత్సలు చేయించుకున్న వీరికి బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ ప్రత్యేక చొరవతో సీఎంరిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరైనట్లు తెలిపారు. గ్రామానికి చెందిన కృష్ణగౌడ్‌కు 60 వేలు, లావణ్యకు 32 వేల, సరస్వతికి 10 వేల 500,మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవి, నాయకులు బుచ్చిమల్లయ్య, నిమ్మ ప్రసాద్, ఊట్పూర్ ప్రదీప్, పాష, సింగిరెడ్డి శేఖర్, సుంకెట శ్రీనివాస్, పాలెపు గంగారాం, ప్రతాప్, శేఖర్, సుంకరి గంగాధర్ తదితర కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

సమగ్రలో సకాలం బంద్

● ఆగిపోయిన మధ్యాహ్న భోజన బిల్లులు, నిలిచిపోయిన ఆన్‌లైన్ సేవలు
● మండల విద్యావనరు కేంద్రాల్లో పని చేస్తున్న సిబ్బంది ప్రభావం

జక్రాన్‌పల్లి,డిసెంబరు22(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గత 13రోజుల నుంచి సమగ్ర శిక్షలో పని చేస్తున్న డేటా ఎంట్రీ ఆపరేటర్‌లు, ఎం ఆర్‌సీ, సీఆర్‌పీ సిబ్బంది సమ్మె చేసున్నారు. దీంతో పీఎం పోషన్, ట్రెజరీకి సంబంధించిన మధ్యాహ్న భోజన బిల్లులు నిలిచిపోయాయని వంట ఏజెన్సీ నిర్వాహకులు తెలిపారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించే వంట కార్మికుల బిల్లులను ప్రతీనెల బ్యాంకులకు పంపించి ఈ బిల్లుల ను మండల విద్యాధికారి కార్యాలయంలో పని చేసే డెటా ఎంట్రీ ఆపరేటర్‌లు ఆన్‌లైన్ చేసి ట్రెజరీకి పంపిస్తారు. జిల్లా లోని ప్రతీ మండ లంలో సుమారు 50నుంచి 150వరకు వంట కార్మికులు ఉంటారని తెలి పారు. ఈ అకౌంట్ లలో బిల్లులు జమ చేయాల్సి ఉంటుంద న్నారు. ఈ సమ్మె వల్ల మండల విద్యాధికారుల ఆయా మండలాల్లో పనులు నిలిచిపోతున్నా యన్నారు. అలాగే మధ్యాహన భోజన బియ్యం ఇండెంట్ ఆన్‌లైన్ చేసే వారు లేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రతీరోజు నిర్వహించే ఆన్‌లైన్ సేవలు నిలిచిపోయాయ న్నారు. మరో వైపు కేజీబీవీలు, భవిత సెంటర్ లు పాఠశాలల్లో బోదన లేక విద్యార్థులు ఇబ్బం దులు పడుతున్నామని విద్యార్థులు తెలిపారు. ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరిం చాలని కోరుతున్నారు.

రోడ్డంత దుమ్ము.. వెళ్లాలంటే దమ్ము

కోటగిరి,డిసెంబరు22(ఆంధ్రజ్యోతి): గుంతలు, కంకర రహదారులపై రాకపోకలు సాగించాలంటే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండల కేంద్రంలో కేవలం ఒక కిలో మీటరు రహదారిపై కంకర వేసి వదిలి వేయడంతో దుమ్ము, ధూళికి రహదారికి ఇరువైపులా ఉన్న ప్రజలు, ప్రయాణించే ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కోటగిరి, బస్వాపూర్ రహదారిలో సుమారు 800మీటర్ల రోడ్డు నిర్మాణానికి 75లక్షల రూపాయల నిధులు మంజూరయ్యాయి. కోటగిరి, పొతంగల్, రుద్రూరు ప్రధాన రహదారి నుంచి బస్వాపూర్ రహదారిలో 800మీటర్ల బీటీ రోడ్డు నిర్మించాల్సి ఉంది. గత 15ఏళ్ల క్రితం 10కిలో మీటర్ల మేర డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టిన 800మీటర్ల రహదారి పనులు నిలిచిపోయ్యాయి. ఈ రహదారిని పూర్తి చేసేందుకు 75లక్షలు మంజూరయ్యాయి. పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ ఏడాది క్రితం రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ నిర్మించారు. బీటీ రోడ్డు పూర్తి చేసేందుకు కంకర వేశారు. నాటి నుండి నేటి వరకు రహదారి నిర్మాణం చేపట్టకపోవడంతో ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ రహదారి వెంట కోటగిరి, ఎక్లాస్‌పూర్, సుద్దులం, కొత్తపల్లి, అడ్కాస్‌పల్లి, లింగాపూర్‌తో పాటు బీర్కూర్ మండల ప్రజలు నిత్యం ప్రయాణిస్తుంటారు. 800మీటర్ల రహదారిలో ప్రయాణం చేయాలంటే దుమ్ము, ధూళికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనీసం గ్రామ పంచాయతీ అధికారులు దుమ్ము, ధూళిని అరికట్టేందుకు రోడ్డుపై ట్యాంకర్ ద్వారా నీటితో తడిపి అరికట్టాల్సి ఉన్న నిధుల లేమీతో అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఈ రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఇళ్ల దుమ్ము, ధూళితో నిండిపోయి అనారోగ్యంతో ఆసుపత్రుల పాలవుతున్నారు. అధికారులు స్పందించి ఇప్పటికైన రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని కాలనీవాసులు హెచ్చరిస్తున్నారు.



దుమ్ము ధూళితో నిండిపోయిన కోటగిరి-బస్వాపూర్ రహదారి

పోస్టర్ల ఆవిష్కరణ

డిచ్‌పల్లి,డిసెంబరు 22(ఆంధ్రజ్యోతి):24సంవత్సరాల ఉపాధ్యాయ పండితుల కళలను నేరవేర్చిన ప్రభుత్వానికి ఈ నెల 29న న్యూ అంబేద్కర్ భవన్ తిలక్ గార్డెన్ ఆవరణ లో కృతజ త సభ నిర్వహి స్తున్నట్లు అధ్యక్షుడు జమిముళ్ల కార్యదర్శి రమణచారి, సహకార్యదర్శిశాలిని, ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు, హింది, ఉర్దూ పదోన్నతులు పొందిన పండితులు ఈ సభకు హాజరు కావలని వారు కోరారు. ఈ సందర్బంగా రూరల్ ఎమ్మెల్యే పోస్టర్ లను ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే ను పండిత సంఘప్రతినిధులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, శివనా గమని, నరేశ్ రావు, ప్రవీన్ కుమార్, నగేశ్, పాల్గొన్నారు.

గాయపడ్డ పెద్దన్న గౌడ్

డిచ్‌పల్లి,డిసెంబరు 22(ఆంధ్రజ్యోతి): డిచ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని నడిపల్లి శివారులో ఎఫ్‌సీఐ గోదాముల వద్ద రోడ్డు గుంతల మయంగా మారడంతో డిచ్‌పల్లి నుంచి నిజామాబాద్ వెళ్తున్న మల్లపూర్ కు చెందిన పెద్దన్న గౌడ్ ను వెనుక నుంచి మరో వాహనం ఢీకొనడంతో తీవ్రంగా గాయపడిన ట్లు స్థానికులు తెలిపారు.అధికారులు వెంటనే రోడ్డు మరమ్మత్తులు చేయాలని కోరుతున్నారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

ఖిల్లా, డిసెంబరు22(ఆంధ్రజ్యోతి):నగరంలోని ఐదవ టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలోని లలితనగర్‌లో పేకాట ఆడుతున్న తొమ్మిదిమందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.14వేల8 వందల 41ల నగదును స్వాదీనం చేసుకున్నట్లు ఐదవటౌన్ ఎస్ఐ గంగాధర్ తెలిపారు. ఖచ్చితమైన సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ ఇన్‌చార్జీ ఏసీపీ నాగేంద్రచారి నేతృత్వంలో ఇన్స్‌పెక్టర్ అంజయ్య సిబ్బందితో కలిసి పేకాట స్థావరంపై దాడి చేశారు. పేకాట ఆడుతున్న వారిని గుర్తించి వారిని కేసు నమోదుకు ఐదో టౌన్ పోలీసులకు అప్పగించారు.

ఘనంగా ఎల్లమ్మ బోనాలు



డొంకేశ్వర్ ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డిని సన్మానిస్తున్న గౌడ సంఘ సభ్యులు

డొంకేశ్వర్, డిసెంబరు22(ఆంధ్రజ్యోతి): డొంకేశ్వర్ మండలంలోని నూత్‌ఎల్లి గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ బోనాలను ఆదివారం ఘ నంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ఇంటికో బోనాలతో నెత్తిపై ఎత్తుకొని ఊరేగింపుగా ఆలయానికి వెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. పిల్లపాపలు, పంటలు చల్లగా చూడాలని ప్రత్యేక పూజలు చేశారు. ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి హాజరై పూజలు చేశారు. హాజరైన ఎమ్మెల్యేకు గౌడ కులస్థులు శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఆలూర్‌లో ఘనంగా మల్లన్నస్వామి జాతర



ఆలూర్‌లో మల్లన్నస్వామి రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

పెర్కిట్ డిసెంబరు22(ఆంధ్రజ్యోతి): ఆలూర్ మండల కేంద్రంలో వీడీసీ ఆధ్వర్యంలో ఆదివారం మల్లన్నస్వామి (కండె రాయుడు) జాతర, రథోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలూర్‌తో పాటు పరిసర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. మహిళలు బోనాలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకొని స్వామివారికి పూజలు నిర్వహించారు. అనంతరం రథోత్సవం ఘనంగా నిర్వహించారు. డప్పులు, డోలు వాయిద్యాలతో భక్తులు రథం (షిడే)ను ఆలయం చుట్టు 17సార్లు ప్రదక్షిణలు చేశారు.. ఈ జాతరకు ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ పి.వినయ్‌కుమార్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.. ఈ కార్యక్రమంలో వీడీసీ అధ్యక్షుడు బార్ల ముత్యం, వీడీసీసభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

భీమ్‌గల్‌లో పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు

భీమ్‌గల్‌రూరల్, డిసెంబరు22(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని శ్రీ భారతి విద్యాలయం ఉన్నత పాఠశాల 2005-06 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం లింబాద్రిగుట్టపై ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 18ఏళ్ళ తర్వాత కుటుంబ సభ్యులతో సహా పూర్వవిద్యార్థులు ఆత్మీ సమ్మేళనంలో కలుసుకున్నారు.ఈ సందర్భంగా విద్యనేర్పిన గురువులను పూలమాలలు, శాలువతో ఘనంగా సన్మానించారు. పూర్వవిద్యార్థులు ఒకే చోట కలుసుకొని చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసూకుంటూ ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో అబిసింగ్, సంగీత, బద్రి, జలజ, బొప్పారం శ్రీనివాస్, కంకణాల రాజేశ్వర్, మాణిక్యశ్రీనివాస్, భాను ప్రకాష్, గణేష్, రాజ్‌కుమార్, ఉపాధ్యాయులు, పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిలో మాయమవుతున్న గుట్టలు



మైదానం అయిన గుట్ట



గండి మాసానిపేట్ సబ్ స్టేషన్ ప్రాంతంలో తవ్వుతున్న మొరం

- దర్జాగా తవ్వేసి మొరాన్ని తరలిస్తున్న అక్రమార్కులు
- వందలాది ట్రాక్టర్‌లతో తరలింపు
- పట్టించుకోని రెవెన్యూ శాఖ అధికారులు

ఎల్లారెడ్డి, డిసెంబర్ 22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు ప్రాంతాల్లో గుట్టలు మాయమవుతున్నాయి. పేద, మధ్యతరగతి వాళ్ళ నిర్మాణానికి ఇతర అవసరాలకు ఎక్కడైనా మట్టి తెచ్చుకుంటే ఎన్నో ఇబ్బందులకు అధికారులు గురిచేస్తారు. గుట్టలను తవ్వి పట్టపగలే యథేచ్ఛగా ట్రాక్టర్ల ద్వారా మొరాన్ని ప్రభుత్వ కార్యాలయాల ముందు నుంచి తరలిస్తున్నా అధికారులు స్పందించడం లేదని స్థానికులు ఆశ్చర్యపోతున్నారు. వీరికి అధికారుల అండదండలు రాజకీయ నాయకులు, పలుకుబడి ఉండటం వల్లనే మరో మాఫి యా రెచ్చిపోతుందని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఎల్లారెడ్డి పట్టణ పరిధిలో గండి మాసానిపేట్, దేవునిపల్లి, మీసంపల్లి, రాజులకుంట, ఆజామాబాద్, అన్నాసాగర్, వెల్లుట్లపేట, పట్టణ గ్రామాల పట్టణ పరిధిలోని గుట్టలను, కుంటలను, చెరువులలో సైతం కొంత కాలంగా మొరంను దర్జాగా తవ్వుకుంటే పట్టించుకునే వారు కరువయ్యారని స్థానికులు అంటున్నారు. ప్రభుత్వానికి ఎలాం టి రుసుము చెల్లించకుండా అనుమతులు పొందకుండానే అక్రమం గా తవ్వకాలు చేపడుతుండటంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎల్లారెడ్డి మండలంలోని మొత్తం 33 గ్రామాలు ఉండ గా చాలా వరకు పల్లెలో అటవీశాఖ భూములున్నాయి. వీటిలో కొన్ని పలువురు రైతులకు సంబంధించిన వ్యవసాయ క్షేత్రాలకు సమీపంలోనే ఉన్నాయి. ఆ భూముల్లో గుట్టలను తవ్వి స్థలాన్ని కలుపుకోవాలని తవ్వకాలు చేపడుతున్నారు. ఫలితంగా వృక్ష సంపద కనుమరుగవడమే కాకుండా ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. కొందరు అక్రమార్కులు మట్టి కోసం తవ్వకాలు చేపడుతుండడంతో పలుచోట్ల గుట్టలు పూర్తిగా అదృశ్యమయ్యాయి. ప్రభుత్వ భూమిని ఆక్రమించడానికి గుట్టలను తవ్వి చదును చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీనిపై స్థానిక నాయకులు ఫిర్యా దుచేస్తే అధి కారులు కొంత హడావుడి చేసే తరువాత పట్టించు కోవడం లేదని చెబుతున్నారు. గుట్టల తవ్వకంతో పర్యావరణ సమతుల్యం దెబ్బతింటుందని ప్రజలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి ప్రభుత్వ భూములను కాపాడాలని కోరుతున్నారు.

● చర్యలు తీసుకుంటాం

అనుమతి లేకుండా గుట్టలను తవ్వితే చట్టపరంగా చర్యలు తీసుకుంటాం. వ్యవసాయ భూమి సమీపంలోని ప్రభుత్వ భూమిని ఆక్రమించాలని చూస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటాం. మొరం, మట్టి తవ్వకాలకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి. ఎవరైనా ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే తమ దృష్టికి తీసుకురావాలని చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

- మహేందర్,
తహసీల్దార్, ఎల్లారెడ్డి

ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్

- విద్యుత్ అధికారులు రారు !
- మరమ్మతులు చేయరు

జర దేఖో!!



ట్రాన్స్‌ఫార్మర్‌కు బండరాయి కట్టిన కృష్ణాజివాడి గ్రామస్థులు

తాడ్వాయి, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కృష్ణాజివాడి గ్రామంలో ట్రాన్స్‌ఫార్మర్‌కు గ్రామస్తులు బండరాయిని కట్టి కాలం వెళ్లదీస్తున్నారు. విద్యుత్ అధికారులకు ఎన్నో సార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ట్రాన్స్‌ఫార్మర్ ఆటోమే టిక్‌గా టిప్ అవడం వలన విద్యుత్తు అంతరాయం ఏర్పడుతోంది. టిప్ కాకుండా బండరా యిని కట్టుకున్నామని గ్రామస్తులు తెలిపారు. ఏళ్ళు గడుస్తున్నా విద్యుత్తు అధికారులు కన్నెత్తి చూడడం లేదు. ఇంకా ఎన్ని రోజులు మోయాలా ఈ బరువు అన్నట్లు చూస్తుంది. అధికారులు చూసి బండరాయిని తొలగించి సక్రమంగా పనిచేసేలా చూడాలని గ్రామస్తులు అంటున్నారు.

హరితహారం చెట్ల నరికివేత



రహదారికి ఇరువైపులా నరికివేసిన హరితహారం చెట్లు



అక్బర్ వెళ్లే రోడ్డుకు ఇరువైపులా నరికిన హరితహారం చెట్లు

- వేల్పూర్ గ్రామాల ప్రధాన రహదారుల ఇరువైపులా చెట్లను నరికి వేస్తున్న రైతులు, ట్రాన్స్‌కో సిబ్బంది
- పట్టించుకోని అధికారులు

వేల్పూర్, డిసెంబరు22(ఆంధ్రజ్యోతి): ఉపాధిహామీ పథకం కింద కూలీలకు పనులు కల్పించేందుకు రహదారులకు ఇరువైపుల హరితహారం మొక్కలు నాటారు. అవి ప్రస్తుతం చెట్లుగా ఎదిగాయి. అయితే చెట్లు ఏపుగా పెరగడం వల్ల నీడతో తమ భూమిలో పంటలు సరిగా పండడం లేదంటూ రైతులు ఒక వైపు చెట్లు నరికి వేస్తున్నారు. మరో వైపు విద్యుత్ వైర్‌ల కింది నాటిన మొక్కలు ఏపుగా పెరిగి విద్యుత్ వైర్‌లకు తగులుతూ కరెంటు సరఫరాకు అంతరాయం కలగుతున్నాయని, దీంతో ట్రాన్స్ కో సిబ్బంది చెట్లను నరికివేస్తున్నారు. ఉన్నతాధికారులు ఇచ్చిన టార్గెట్‌ను పూర్తి చేయాలన్న హడావిడిలో ముందు చూపు లేకుండా ఉపాధి హామీ పథకం సిబ్బంది విద్యుత్ లైన్‌ల ను గమనించపోవడం, అలాగే రైతుల భూములు అనుకొని మొక్కలు నాటుతూ తమ లక్ష్యాన్ని పూర్తిచేయడంతో ఈ దుస్థితి నెలకొంది. మండలంలోని అన్ని గ్రామాలలోని ప్రధాన రహదారుల ఇరువైపుల పెరిగిన హరితహారం చెట్లు ఈ రకంగా నరికివేతకు గురవుతుండడం, మరోవైపు రైతులు చెత్తకు నిప్పంటించడం వల్ల చెట్లు కాలిపోతున్నాయి. దీంతో కోట్లా ది రూపాయల ప్రభుత్వ ఆదాయం వృథా అవుతుందని పలు వురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



పచ్చలనడ్కుడ రోడ్డు ఇరువైపులా నరికివేసిన చెట్లు

భారీ వాహనాలతో కుంగుతున్న కల్వర్టు



నాగాపూర్ వైపు మొరంతో వెలుతున్న భారీ వాహనం



ధ్వంసమవుతున్న ఉప్లూర్ - నాగాపూర్ రహదారి

- ఉప్లూర్ - నాగాపూర్ రహదారి పూర్తిగా ధ్వంసం
- పట్టించుకోని అధికారులు
- ప్రయాణికులకు ఇబ్బందులు

కమ్మర్‌పల్లి, డిసెంబరు 22: (ఆంధ్రజ్యోతి) మండలంలోని ఉప్లూర్ గ్రామం నుంచి నాగాపూర్ గ్రామానికి, వ్యవసాయతోటలకు వెళ్లే ప్రధాన రహదారి పదిహేనురోజులుగా భారీ వాహనాలు (మొరం టిప్పర్లు) రాకపోకలు సాగిస్తుండడంతో రహదారి పూర్తిగా ధ్వంసమవుతోంది. గతంలో వరదల కారణంగా ఈ రహదారి కొట్టుకుపోగా అధికారుల స్పందించకపోవడంతో నాగాపూర్ గ్రామస్తులు తమకు వ్యవసాయతోటల్లోకి వెళ్లేందుకు ఇబ్బందులు ఎదురవడంతో తాత్కాలికంగా మెరం వేసుకుని ప్రమాదపు అంచులపై ప్రయాణాలు సాగించారు. విషయం తెలుసుకున్న అప్పటి మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి నిధుల మంజూరు చేసిన పనులు ప్రారంభం కాకపోగా ప్రస్తుతం ఉన్నకాస్తా రోడ్డు భారీ వాహనాల రాకపోకలు సాగించడంతో పూర్తిగా ధ్వంసమవుతోంది. మోర్తాడ్ మండల ప్రాంతం నుంచి వరద కాలు నుంచి మెరం తరలింపు వరద కాలువ మీదుగా కమ్మర్‌పల్లి శివారు వరకు వచ్చి అక్కడి నుంచి ఉప్లూర్ రోడ్డుమీదుగా దమ్మన్నపేట్ (వడ్డరకాలని) నుంచి నాగాపూర్ రోడ్డుమీదుగా ఈ మొరం టిప్పర్లు రాకపోకలు సాగిస్తున్నాయి. దీంతో రహదారి పూర్తిగా ధ్వంసమవుతోంది. కల్వర్టువద్ద పగులు ఏర్పడింది. అధికారులు స్పందించకపోతే ఉన్నరోడ్డుకాస్త ధ్వంసమై అటు రైతులు పంట పొలాలకు, నాగాపూర్, ఉప్లూర్ గ్రామస్తులు రెండు గ్రామాల మధ్య రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని అంటున్నారు.



వాహనాల రాకపోకలతో కుంగుతున్న కల్వర్టు

బేస్‌బాల్‌లో నిజామాబాద్ జట్టు ఘనవిజయం

డిచ్‌పల్లి, డిసెంబరు 22(ఆంధ్రజ్యోతి): ఈ నెల 18 నుంచి 21 వరకు హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీల్లో హైదరాబాద్ జట్టుపై నిజామాబాద్ జట్టు గెలపొందింది. జిల్లా జట్టు బేస్‌బాల్ సీఎం కప్ -2024 చాంపియన్‌గా గెలుపొందినట్లు టీవైవో ముత్తెన్న జిల్లా అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వినోద్ తెలిపారు ఆదివారం జిల్లాకు వచ్చిన క్రీడకారులను, కోచ్‌లను జిల్లా అధ్యక్షుడు వారిని సన్మానించారు. ప్రభాకర్‌రెడ్డి, మర్కంటి గంగామోహన్, సుద్దపల్లి గురుకుల ప్రిన్సిపాల్ నళిని, స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ నీరాజరెడ్డి పీఈటీ స్వప్న, క్రీడాకారులు అభినందించారు.



రాష్ట్ర సీఎం కప్ బేస్‌బాల్ పోటీల్లో విజయం సాధించిన నిజామాబాద్ జిల్లా జట్టు

ధ్యానంతో మానసిక ఒత్తిడి దూరం

మద్నూర్, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి) : ధ్యానంతో మానసిక ఒత్తిడి తగ్గుతుందని, జ్ఞాపకశక్తి పెరుగుతుందని, పతంజలి యోగా శిష్యులు జూబ్రె సంజీవ్ అన్నారు. ప్రపంచ మొదటి ధ్యాన దినోత్సవాన్ని పురస్కరించుకొని డోంగ్లి మండల కేంద్రంలో రెండు రోజులుగా ధ్యాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ధ్యానం చేస్తే మానసిక శక్తి పెరుగుతుందని అన్నారు. ధ్యానం యోగాపై ఆయన సూచనలు చేశారు. యోగా విశిష్టత గురించి వివరించారు. మానసిక శారీరక ఒత్తిడిని తగ్గించుకోవడానికి ధ్యానమే మార్గమని గుర్తు చేశారు. ఆరోగ్య పరిరక్షణ కోసం ధ్యానం ఉపయోగపడుతుందని తెలిపారు.



దోంగ్లి మండల కేంద్రంలో పతంజలి యోగా ఆధ్వర్యంలో ధ్యాన కార్యక్రమం

ఘనంగా అయ్యప్ప స్వామి పూజలు



కోటగిరిలో అయ్యప్ప స్వామి శోభాయాత్ర



భక్తి

భిక్కనూరులో అయ్యప్ప ఉత్సవ విగ్రహాల ఊరేగింపు

నవీపేట,డిసెంబరు22(ఆంధ్రజ్యోతి): శ్రీ అయ్యప్ప స్వామి ఆరట్టు మహోత్సవాన్ని ఆదివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. అయ్యప్పస్వామి విగ్రహాన్ని ప్రత్యేకరథంలో ఉంచి పురవీధులలో శోభాయాత్ర నిర్వహించారు. అయ్యప్పస్వామి ఆలయం నుంచి ప్రారంభమైన ఈ శోభాయాత్ర గ్రామంలోని పలు వీధులగుండా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి, వినాయకుడు, కుమారస్వామి, పరమశివుడు, శ్రీరాముని వేషధారణ ధరించిన చిన్నారులు శోభాయాత్రలో పాల్గొని అందరిని ఆకట్టుకున్నారు. అంతకు ముందు ఆలయంలో అయ్యప్ప స్వామికి ప్రత్యేకపూజలు, అభిషేకం, హారతి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం రాత్రి ఆలయంలో మహ పడిపూజ నిర్వహించారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున అయ్యప్ప మాలధారులు, భక్తులు పాల్గొన్నారు.

కోటగిరి: మండల కేంద్రంలో ఆదివారం అయ్యప్పస్వామి ఆరట్టు మహోత్సవం కన్నుల పండువగా సాగింది. అయ్యప్ప స్వామి ఆలయం నుంచి అయ్యప్ప స్వామి విగ్రహాన్ని ప్రత్యేక రథంలో ఉంచి గ్రామంలోని పలు వీధులలో శోభాయాత్ర నిర్వహించారు. అయ్యప్ప నామ స్మరణతో శోభాయాత్ర పలువురిని ఆకట్టుకుంది. అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకం, హారతి, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.



నవీపేటలో...

భిక్కనూరులో అయ్యప్ప ఉత్సవ విగ్రహాల ఊరేగింపు

భిక్కనూరు: భిక్కనూరు మండల కేంద్రంలోని హరిహరపుత్ర అయ్యప్ప సేవాసంఘం ఆధ్వర్యంలో ఆదివారం అయ్యప్ప ఉత్సవ విగ్రహాల ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఆలయంలో గురుస్వాములు, అర్చకుల ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేకపూజలు నిర్వహించి తీరొక్కపూలతో అలంకరించిన ప్రత్యేక వాహనంపై ఉత్సవ విగ్రహాలను పెట్టి గ్రామంలోని ప్రధానవీధుల గుండా రంగులు చల్లుకుంటూ అయ్యప్ప పాటలు పాడుతూ ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ఊరేగిం పునకు హారతులతో స్వాగతం పలికి ఉత్సవవిగ్రహాల దర్శనం చేసుకున్నారు. కాగా అయ్యప్పస్వాములు ఈ మేరకు పెద్దఎత్తున్న భిక్షాటన చేశారు. అనంతరం అయ్యప్ప గురుస్వాములు మాట్లాడుతూ అయ్యప్ప సేవా సంఘం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా రామానుజన్ జయంతి వేడుకలు



బీర్కూర్‌లో రామానుజన్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

బీర్కూర్, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి): బీర్కూర్ మండల కేంద్రంలోని జ్యోతిబా గురుకుల పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని ఆదివారం విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా జరుపుకున్నారు. రామానుజన్ చిత్ర పటా నికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సం దర్భంగా గురుకుల పాఠ శాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ 20వ శతాబ్దంలో ప్రఖ్యాతి గాంచిన శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ పుట్టినరోజును జాతీయ గణిత దినోత్సవంగా జరుపుకుంటామని, రామా నుజన్ సంఖ్యా శాస్త్రంలో విశేష కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పవన్, విద్యార్థులు, పాల్గొన్నారు.

వ్యవసాయ కూలీలకు ఆసరా భృతి అందించాలి



సమావేశంలో మాట్లాడుతున్న పీ.రామకృష్ణ

కామారెడ్డిటౌన్,డిసెంబరు 22(ఆంధ్రజ్యోతి):ఉపాధి కూలీలతో పాటు అన్ని రకాలవ్యవసాయకూలీలకు ఆసరాభృతి అందించాలని అఖిలభారత ప్రగతి శీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్రప్రధానకార్యదర్శి పీ.రామకృష్ణ డిమాండ్ చేశారు. ఆదివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రూ.12 వేల ఆసరా భృతిని రూ.6వేల చొప్పున రెండువిడుతలుగా కూలీలకు ఈనెల 28 నుండి ఇవ్వనున్నట్లు ప్రకటించడం హర్షించదగిన విషయమని తెలిపారు.కాని 100 రోజులు పనిచేసిన ఉపాధికూలీలకు అందిస్తామని ప్రకటించడం సరైంది కా దని అన్నారు. ఉపాధి కూలీలు కాకుండా వ్యవసాయరంగంలో కూడా అనేక పనులు చేసే కూలీలు ఉన్నారని వీరికి కూడా ఆసరా భృతిని అందించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్)మాస్‌లైన్ జిల్లా నా యకులు ప్రకాష్, పీడీఎస్‌యూ రాష్ట్రకోశాధికారి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

వాస్తవ చరిత్రను విద్యార్థులకు వివరించాలి



మాట్లాడుతున్నవిద్యాభారతీ అఖిలభారత ఉపాధ్యక్షుడు మురళి

కామారెడ్డిటౌన్,డిసెంబరు 22(ఆంధ్రజ్యోతి): ఎన్నో ఏళ్ల గొప్పచరిత్ర కలిగిన భారతదేశచరిత్రను కొందరు తమస్వార్థం కోసం మార్పులుచేస్తు పుస్తకాలలోకి ఎక్కిస్తున్నారని విద్యాభారతీ అఖిలభారత ఉపాధ్యక్షుడు మురళి అన్నారు.ఆదివారం కామారెడ్డిజిల్లాకేంద్రంలో హిందూవాహని తెలంగాణ బోధనలో భాగంగా ఉపాధ్యాయుల అయామ్ కార్యశాల నిర్వహించగా ఆయన పాల్గొని మాట్లాడారు. జాతీపునర్ నిర్మాణంలో ఉపాధ్యాయులు ప్రధాన పాత్ర పోషించాలని వాస్తవచరిత్రను విద్యార్థులకు వివరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత సంఘటన మంత్రి ముడుపు యాదిరెడ్డి, బోధన ఆయామ్ ప్రాంత ప్రముఖ్ లీల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

తిప్పాపూర్ ఎమ్మార్పీఎస్ నూతన కార్యవర్గం ఎన్నిక



తిప్పాపూర్‌లో నియామకపత్రాలను అందజేస్తున్న దృశ్యం

భిక్కనూరు, డిసెంబరు 22(ఆంధ్రజ్యోతి): భిక్కనూరు మండలంలోని తిప్పాపూర్ గ్రామ ఎమ్మార్పీఎస్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం మండ అధ్యక్షుడు కర్రోల్ల రాజు సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పసిగాల్ల భరత్‌రాజు, ఉపాధ్యక్షులుగా దీపారాజు, మహేష్, ప్రధానకార్యదర్శిగా శామర్తి రజినికాంత్, సహాయకార్యదర్శులుగా సురేష్, మిడీయా ఇన్‌చార్జిగా భూంపల్లి రాజేందర్, సభ్యులుగా బాబు, లక్ష్మణ్, సుమంత్, రాము, స్వామి, సతీష్, జగదీష్ ఎన్నికయ్యారు. కాగా నూతన కార్యవర్గానికి మండల అధ్యక్షుడు నియామకపత్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ



అన్నాసాగర్‌లోబాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే



బాధిత కుటుంబ సభ్యులకు చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే మదన్

ఎల్లారెడ్డి, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి మండలంలోని అన్నాసాగర్ గ్రామానికి చెందిన ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంగారెడ్డి భార్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు ఆదివారం స్థానిక నాయకులతో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించి కుటుంబానికి అండగా ఉంటారని భరోసా కల్పించారు. ఆయనతో పాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రామ్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ, నాయకులు సామెల్, గురు ప్రతాప్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

● విద్యుత్ ప్రమాద బాధిత కుటుంబాలకు చెక్కు అందజేత

ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని రాజంపేట మండలంలోని ఎల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన మొకిరి ఎల్లయ్య ఇటీవల విద్యుత్ ప్రమాదంలో మృతి చెందారు. వారి కుటుంబా సభ్యులకు ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు విద్యుత్‌శాఖ తరఫున బా.,దిత కుటుంబ సభ్యులకు రూ. ఐదు లక్షల చెక్కును అందించారు. ఈ కా ర్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా, పట్టణ అధ్యక్షుడు వినోద్‌గౌడ్, మండలనాయకులు తదితరులు పాల్గొన్నారు.

● రూ.5లక్షల చెక్కు అందజేత

రాజంపేట: రాజంపేట మండలంలోని ఎల్లారెడ్డిపల్లిగ్రామానికి చెందిన మొకిరి ఎల్లయ్య గత కొద్దిరోజుల క్రితం వ్యవసాయపొలంలో విద్యుత్ షాక్‌కు గురై చనిపోయాడు. దీంతో ఆదివారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విద్యుత్‌శాఖ ద్వారా రూ.5లక్షల చెక్కును మృతుని భార్య ముక్కిరి మంజూలకు ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు అందించారు.ఈ సందర్భంగా మండల యూత్ అధ్యక్షుడు సల్మాన్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ కష్టాల్లో ఉన్నవారికి తన వంతుగా సాయం చేస్తు అతి తక్కువ సమయంలో విద్యుత్ డిపార్ట్‌మెంట్ ద్వారా చెక్కు అందేవిధంగా ఎమ్మెల్యే కృషిచేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ సెల్ ఉపాధ్యక్షుడు బీరయ్య, ఎల్లైశం, మల్లేష్ ,మండల నాయకులు పాల్గొన్నారు.



చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే

ఉత్సాహంగా నవోదయ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవోదయ పూర్వ విద్యార్థులు వీరే ..

నిజాంసాగర్, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి): ఉభయ జిల్లాలోని ఏకైక పాఠశాల జవహర్ నవోదయ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఉత్సాహంగా ఉల్లాసంగా కొనసాగాయి. 1986-1987 సంవత్సరంలో విద్యాభ్యాసం చేసిన ఎనిమిదవ బ్యాచ్ లకు చెందిన విద్యార్థులు సమ్మేళనాన్ని నిర్వహించారు. గత నెల విద్యాలయ ప్రిన్సిపాల్ సత్యవతి పదవి విరమణ చేసిన సత్యవతి విద్యాలయంలో హిస్టరీ లెక్చరర్‌గా విధులు నిర్వహించిన బాలాజీ లు ముఖ్యఅతిథిగా ఈ ఆత్మీయ సమ్మేళనానికి హాజరయ్యారు. పూర్వ విద్యార్థులు విద్యాలయ ఆవరణలో మూడు లక్షల రూపాయల వ్యయంతో సోషల్ పార్కును ఏర్పాటు చేశారు. ఈ సోషల్ పార్కులో జాతీయ చిహ్నం తోపాటు పలువురు జాతీయ నాయకుల విగ్రహాల ఏర్పాటుతో పాటు చుట్టూ పార్క్ ఏర్పాటు చేసి పదవీరమన పొందిన సత్యవతి ప్రధానాచార్యులు ఈ పార్కును ప్రారంభించారు. విద్యార్థుల యొక్క సౌకర్యార్థం మూడు లక్షల రూపాయల వ్యయంతో రెండు హాట్ వాటర్ గీజర్ అని కూడా ఈ సందర్భంగా ఏర్పాటు చేసి విద్యాలయానికి అంకితం చేశారు. ఈ సంవత్సరము ఈ కార్యక్రమంలో 32 బ్యాచ్ నుంచి సుమారుగా 600 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. పూర్వ విద్యార్థుల నృత్యాలు పాఠశాల విద్యార్థులను ఆకట్టుకున్నాయి ఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు ఎర్రోళ్ల వినయ్ కుమార్ మాట్లాడుతూ నవోదయ విద్యాలయంలోని విద్యార్థులు చేసిన 32 బ్యాచ్ల విద్యార్థిని విద్యార్థులు అన్ని రంగాలలో స్థిరపడ్డారని ఆయన కొనియాడారు. పాఠశాలలో మారుమూల ప్రాంతాల్లో విద్యాభ్యాసం చేసిన వారే కీర్తిని చాటుతున్నారని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఈ పాఠశాలలను పూర్వ విద్యార్థులు కొనియాడారు. నిజాంసాగర్ ప్రాజెక్టు పరిసర ప్రాంతంలో జవహర్ నవోదయ పాఠశాల ఉండడం ఉభయ జిల్లాల విద్యార్థుల అదృష్టమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం కార్యదర్శి అనిల్ కుమార్, కోశాధికారి రేణుకా కుమారి, ఉపాధ్యక్షులు బాసెట్టి రాఘవేందర్, నిర్వాహకులు డాక్టర్ విజయరాజ్, అనిల్ కుమార్, రాజబాబు, విక్రమ్, నరహరి, చంద్రకాంత్, ప్రవీణ్, నరేష్ కుమార్, అమరేందర్, గంగా మోహన్, శోభా, రేఖ, సరిత, హరిత తదితరులు నిర్వహించారు. ప్రతి ఏటా వైభవంగా ఈ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తూనే ఉన్నారు. నవోదయ పాఠశాల అంటే జోహార్ లాల్ నెహ్రూ కీర్తి కొని ఆడారు ఆడారు.

హనుమాన్ ఆలయంలో భజన



మండలంలోని సిద్ధరామేశ్వరనగర్ గ్రామంలో భజన చేస్తున్న దృశ్యం

భిక్కనూరు, డిసెంబరు 22(ఆంధ్రజ్యోతి): భిక్కనూరు మండలంలోని సిద్ధరామేశ్వర నగర్ గ్రామ హనుమాన్ ఆలయంలో శనివారం రాత్రి నుండి ఆదివారం తెల్లవారు జామన వరకు గ్రామభజన మండలి ఆధ్వర్యంలో భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భజనమండలి ప్రతినిధులు భక్తి పాటలు పాడుతూ ఈ భజన కార్యక్రమాన్ని కొనసాగిం చారు. కాగా భజన మండలి సభ్యులకు వీడీసీ చైర్మన్ శ్రీనివాస్, గ్రామస్థుడు కరణ్ అల్పాహారం అందజేశారు. ఈ కార్యక్రమంలో భజన మండలి సభ్యులు సిద్దాగౌడ్, జనగామ శ్రీనివాస్, యాదగిరి, బోనాల నాగరాజు, సాయిలు, నార్సింపేట లింగం, నర్సింగ్‌రావు, గుడాల అరుణ్, కూచన్ క్రిష్ణ, శివరాములు, బోయిని బలరాం, నాగులు, బోనాల రమేష్, శ్రీధర్, ఆనంద్, రాకేష్, తదితరులు పాల్గొ న్నారు.

ఖోఖో పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన పోసానిపేట్ విద్యార్థినులు

రామారెడ్డి,డిసెంబరు 22(ఆంధ్రజ్యోతి):సీఎం టోర్నమెంట్‌లో విజయం సాధించిన జిల్లాస్థాయిలో మొదటి బహుమతి సాధించిన రామారెడ్డి మండలం పోసానిపేట్ గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఖోఖో టీం మొదటి స్థానాన్ని సాధించింది. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ చేతుల మీదుగా బహుమతులను అందుకున్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించినటువంటి జిల్లా స్థాయి ఖోఖో పోటీలలో రామారెడ్డి మండలానికి చెందిన ఖోఖో జట్టు జిల్లాస్థాయిలో రాణించి ప్రథమ స్థానంలో నిలిచింది. ఖోఖో బహుమ తులను అందుకుంటున్న సిహెచ్. నేహ, నిహారిక, బి. మేఘన, ఏ.రసజ్ఞ, ఎం. రు తిక ఎంపికైనట్లు పోసానిపేట్ ఉన్నత పాఠశాల హెచ్ఎం శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, కా మారెడ్డి మున్సిపల్ చైర్మెన్ గడ్డం ఇందుప్రియ, డి.వై.ఎస్.ఓ జగన్నాథం, ఎస్.జి. ఎఫ్ సెక్రటరీ హీరాలాల్‌నాయక్,రామారెడ్డి పీఈటీ, విద్యార్థినులు పాల్గొన్నారు.



ఖోఖో పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన పోసానిపేట్ విద్యార్థినులు

పిల్లలతో కలిసి సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మె



పిల్లలతో సమ్మెలో పాల్గొన్న సమగ్ర శిక్షా ఉద్యోగులు

నిజామాబాద్‌అర్బన్, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి):తమ పిల్లలతో కలిసి సమగ్ర శిక్షా ఉద్యోగులు సమ్మెలో పాల్గొన్నారు. 16వ రోజు సమ్మెలో భాగంగా ఆదివారం జిల్లా పాత కలెక్టరేట్ వద్ద సమగ్ర శిక్షా ఉద్యోగులు ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా తమ పిల్లలకు అక్కడే చదువులు చెప్పి తమ సమస్యను ప్రభుత్వం పరిష్కరించాలని నిరసన తెలిపారు. 20 ఏళ్లుగా విద్యాశాఖలో భాగమైన సమగ్ర శిక్షా ఉద్యోగులు తక్కువ వేతనాలతో వెట్టి చాకిరి చేస్తున్నారని అన్నారు. ఈ దీక్షలకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు కులాచారి దినేష్, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి సత్యనారాయణ సంఘీభావం తెలిపారు. జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా, పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌లకు సమగ్ర శిక్షా ఉద్యోగులు ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో కలిసి తమ సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు.

బీఆర్ఎస్ పార్టీలో పలువురి చేరిక



మాజీ ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరికలు

ఎల్లారెడ్డి, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని నాగిరెడ్డిపేట మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు సుమారు 50 మంది ఆదివారం మాజీ ఎమ్మెల్యే సురేందర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి అయినా అప్పుడే ప్రజలు తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందని ఇప్పటి వరకు నూతన ఎలాంటి అభివృద్ధి పనులు జరగలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డిపేట మండల నాయకులు, ఎల్లారెడ్డి మండల అధ్యక్షుడు జలందర్‌రెడ్డి, ఎల్లారెడ్డి పట్టణ అధ్యక్షుడు ఆదిమూలం సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అన్నాసాగర్ గ్రామంలో ఘనంగా బోనాల పండుగ



అన్నాసాగర్ గ్రామంలో బోనాలు ఊరేగిస్తున్న దృశ్యం

ఎల్లారెడ్డి, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి మండలంలోని అన్నాసాగర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన బోరంచ పోచమ్మ అమ్మవారి ఆలయం వద్ద ఆదివారం గ్రామస్తులు ఆలయం వద్ద ఉదయం పూజలు నిర్వహించి సాయంత్రం బోనాలు ఊరేగించి అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ పాడి పంటలు బాగా పండాలని ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని మొక్కలు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెరుగు నాగరాజు, గ్రామస్తులు కిరణ్, గురు ప్రతాప్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన



ధ్వజస్తంభాన్ని ప్రతిష్టాపన చేసిన దృశ్యం

సదాశివనగర్,డిసెంబరు 22(ఆంధ్రజ్యోతి): మండలంలోని లింగంపల్లి ఆంజనేయ స్వామి ఆలయ ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. రెండురోజులుగా వేదపండితులు రాములు జోషి ఆధ్వర్యంలో హోమకార్యక్రమాలు,నవగ్రహ పూజలు ఘనంగా నిర్వహించి ఉదయం ధ్వజస్తంభ ప్రతిష్టాపన, గోపుర ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులకు తీర్థప్రసాదాలను అందజేసి ఆలయ ప్రాంగణంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు,ఆలయకమిటి ప్రతినిధులు, యువజన సంఘాల నాయకులు,భక్తులు పాల్గొన్నారు.

రామారెడ్డి మున్నూరు కాపు యువజన సంఘం అధ్యక్షుడిగా నేరోళ్ల నాగరాజు



నియామక పత్రం అందజేస్తున్న దృశ్యం

రామారెడ్డి, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లా కేంద్రానికి పది కిలోమీటర్ల దూరంలో ఉన్న రామారెడ్డి మండల కేంద్రంలో ఆదివారం మున్నూరు కాపు మండల యువజన సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన నేరుల నాగరాజును మండల మున్నూరు కాపు సంఘం కడెం శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇలాంటి విభేదాలు తలెత్తకుండా బాధ్యతగా పదవుల తగ్గట్టు విధులు నిర్వహించాలని పలు సలహాలు, సూచనలు, పద్దతులను అందజేశారు. రామారెడ్డి మండల కేంద్రంలోని మున్నూరు కాపు సంఘంలో మండల యువజన సంఘం మున్నూరు కాపు యువజన సంఘం ఎన్నికలు పోటాపోటీగా జరిగాయి. ఈ నిర్వహణా వ్యవస్థ అధ్యక్షుడు కడెం శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. రామారెడ్డి మండల యువజన అధ్యక్షుడిగా నేరోళ్ల నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా గోపు రంజిత్, క్యాషియర్ గా ఆకుల సురేష్, మండల్ కోఆర్డినేటర్గా సుధాకర్, గౌరవ అధ్యక్షులు పలికల నరేష్ గా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల మున్నూరు ప్రధాన కార్యదర్శి కాల హనుమద్లు, నేతలు డప్పుఁరు స్వామి, బండి లింగం, బండారు చంద్రశేఖర్, ఎంబర్ శంకర్, పాలికల కృష్ణ, సలహా దారులు కాసర్ల మారుతి, బండి శేఖర్, కట్లకుంట సుధాకర్, మున్నూరు కాపు సంఘం పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్ కామారెడ్డి



కామారెడ్డి

శాంతి - రోటి కప్‌డా రోమాన్స్
దర్శన్ - విడుదల పార్ట్-2
ప్రియా 70 - పుష్ప-2
ప్రియా 35 - బచ్చలమల్లి

బాన్సువాడ

మహేశ్వరి - పుష్ప-2
వెంకటేశ్వర - ఫణి

చికెన్ ధరలు



రకం	:	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	:	120	140	160
వెన్‌కాబ్(కిలో)	:	130	160	190

